జంట సర్కిళ్లలో న్యాక్ ఇంజినీర్ల తొలగింపు

కుత్బుల్లాపూర్, మార్చి 24 : టౌన్ ప్లానింగ్ విభాగంలో ఔట్‌సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న న్యాక్ ఇంజినీర్ల పై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో వారిని విధుల నుంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ టౌన్‌ప్లానింగ్ సెక్షన్లలో పని చేస్తున్న నల్ల జశ్వంత్, సాయిరాం, పూనంచంద్, దాసరి వెంకటేశ్, జయశ్రీ కొంతకాలంగా ఔట్‌సోర్సింగ్ విధానంలో న్యాక్ ఇంజినీర్లుగా కొనసాగుతున్నారు. అయితే ప్రధాన అధికారులకు అక్రమ నిర్మాణాలను గుర్తించి వారికి నోటీసులను పంపించి ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడంలో వీరు పని చేయాలి.

కానీ విరుద్ధంగా అక్రమ నిర్మాణదారుల వద్ద అధికారుల కు వత్తాసుగా వసూళ్లకు పాల్పడుతున్న ట్లు వచ్చిన పలు ఫిర్యాదుల మేరకు వీరి సేవలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 24 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 11, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 28, క్యాబేజి12, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 23, కాలీఫ్లవర్ 18, దొండ 35, చిక్కుడు 50, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 35, ఆలుగడ్డ 23, కీరా 15, దోసకాయ 23, సొరకాయ 15, పొట్లకాయ (1) 18, కందగడ్డ 65, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, చింతకాయ –, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగకాయ(1) 5 నుంచి 6, పచ్చి బఠాని 40, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 140, కరివేపాకు 100గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

నిధుల విడుదలలో ప్రభుత్వం విఫలం

బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చి 24 : బడ్జెట్‌లో హైదరాబాద్ నగర అభివృద్ధికి కేటాయింపులు ఘనంగా జరిగినప్పటికీ నిధుల విడుదలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ విమర్శించారు. తెలంగాణ బడ్జెట్ 2025 – 26 అసెంబ్లీ సమావేశంలో భాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇతర పద్దులపై జరిగిన చర్చలో ఎమ్మెల్యే వివేకానంద్ హైదరాబాద్ నగర అభివృద్ధిపై బడ్జెట్ కేటాయింపులు, నిధుల విడుదలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్ నగరానికి ప్రతీ ఏడాది రూ.10 వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. జీహెచ్ఎంసీకి రూ.2654 కోట్లు కేటాయించి రూ.1200 కోట్లను మాత్రమే విడుదల చేయడం గుర్తు చేశారు. హెచ్ఎండీఏకు రూ.2,500 కోట్లు కేటాయించి పైసా ఇవ్వలేదన్నారు. జలమండలికి రూ.3385 కోట్లు కేటాయిస్తే.. రుణాలకే రూ.800 కోట్లు ఇచ్చారని, మెట్రో ఇప్పటికే ప్రతిపాదించిన రూట్లను రద్దు చేశారు. మెట్రోకు రూ.1100 కోట్లు కేటాయిస్తే.. రూ. 300 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. మూసీ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.80 కోట్లు మాత్రమే ఇచ్చారని ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో హంగామా చేస్తున్నారన్నారు. జీహెచ్ఎంసీకి రూ.7582 కోట్లు అడిగితే.. రూ.3100 కోట్లే కేటాయించారని సభలో లేవనెత్తారు. ఈ విధంగా గతేడాది కేటాయించిన నిధుల్లో కేవలం 25 శాతమే విడుదల చేయడంపై నగర అభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధి కనిపిస్తుందని విమర్శించారు.

పారిశుధ్య కార్మికుల వేతనాలు రూ.18 వేలకు పెంచాలి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మిక పక్షపాతి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దాతృత్వంతో జీతాలను 7 నుంచి 12 వేలకు పెంచగా, 2023 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ రూ.18వేలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం కార్మికుల జీతాలను రూ. 18 వేలకు పెంచాలని ఎమ్మెల్యే వివేకానంద్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రోడ్లను యంత్రాల ద్వారా ఊడిచేందుకు రాంకీ సంస్థకు పనులను అప్పజెప్పినా, అది ఆచరణలో సాధ్యం కాలేదని. ప్రస్తుతం రోడ్లను కార్మికులే ఊడుస్తున్నా.. బిల్లులు మాత్రం రాంకీకి చెల్లిస్తున్నారని సభ దృష్టికి తీసుకెళ్లారు.

పుట్టగొడుగుల్లా..అక్రమ నిర్మాణాలు

దుండిగల్, మార్చి 24: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం (25) సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. కొందరు జీ – 2 అంతస్తుల వరకు మాత్రమే అనుమతులు తీసుకొని ఐదారు అంతస్తులు నిర్మిస్తుండగా, మరికొందరు ఏకంగా మున్సిపాలిటీ నుంచి గాని, హెచ్ఎండీఏ నుంచి గాని ఎటువంటి అనుమతులు పొందకుండానే బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్నారు. వీటికి

సూరారం ప్రధాన రహదారి ఉమామహేశ్వర స్వామి ఆలయం ఎదురుగా జీరో అనుమతులతో నిర్మించిన బహుళ అంతస్తుల భవనం

సర్కిల్‌కు చెందిన కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది సహకరిస్తుండడంతోనే అనుమతులు లేని నిర్మాణాలు విచ్చలవిడిగా వెళుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది

ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. తాజాగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అవినీతికి పాల్పడుతున్నారనే నెపంతో సోమవారం గ్రేటర్ పరిధిలోని వివిధ సర్కిళ్లలో పనిచేస్తున్న 27 మంది న్యాక్ ఇంజినీర్లను విధుల్లో నుంచి తొలగించగా, ఒక్క గాజులరామారం సర్కిల్ పరిధిలోనే ముగ్గురు న్యాక్ ఇంజినీర్లను తొలగించడం చూస్తుంటే పట్టణ ప్రణాళిక విభాగంలో ఎంత మేర అవినీతి వేళ్లూనుకు పోయిందో అర్థం చేసుకోవచ్చు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని మరో ఇద్దరినీ కూడా జీహెచ్ఎంసీ కమిషనర్ విధుల్లోంచి విధుల్లోంచి తొలగించడం సంచలనం సృష్టించింది. అయితే అక్రమ నిర్మాణదారులతో కొందరు సిబ్బంది, అధికారులు మిలాఖాత్ అవుతూ.. వారిచ్చే అమ్యామ్యాలకు ఆశపడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి . స్థానికులు ఫిర్యాదు చేసిన ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా బుట్ట దాఖలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అదే సమయంలో నిర్మాణదారులకు కోర్టుకు వెళ్లి స్టేటస్కోలు, నాట్ టు ఎంటర్ ప్రేయర్ ఆర్డర్లు తెచ్చుకోవాలని సలహాలు ఇస్తూ తమ పదం కడుపుకుంటున్నట్లు విమర్శలున్నాయి. ఇక మరికొందరికి నిర్మాణం బయటవైపు త్వరగా పనులు పూర్తి చేసుకొని రంగులు వేసుకోవాలని అధికారులు సిబ్బంది సలహాలు ఇస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇలా లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుండటంతోనే న్యాక్ సిబ్బందిని జీహెచ్ఎంసీ కమిషనర్ విధుల్లోంచి తొలగించినట్లు సమాచారం. అవినీతికి పాల్పడుతున్న అనే ఆరోపణతో న్యాక్ సిబ్బందిని తొలగించినట్లే అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పైన చర్యలు తీసుకుంటే బాగుంటుందని సర్వత్రా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తద్వారా జీహెచ్ఎంసీకి ఆదాయం కూడా చేకూరుతుందని పలువురు మరోవైపు జీహెచ్ఎంసీ నుంచి ఎటువంటి అనుమతులు (జీరో పర్మిషన్స్) తీసుకోకుండానే చేపట్టిన నిర్మాణాలతో పాటు, రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్ బిల్డింగులను నిర్మిస్తున్న నిర్మాణదారుల నుంచి, అదే సమయంలోజీ – 2 అనుమతులతో ఐదారు అంతస్తులు నిర్మిస్తున్న నిర్మాణదారుల పైన కఠినచర్యలు తీసుకుంటే బాగుంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దిశగా జీహెచ్ఎంసీ కమిషనర్ దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

మహదేవపురంలో అనుమతులకు మించి చేపట్టిన నిర్మాణం

గాజులరామారం డివిజన్ కైలాస హిల్స్‌లో

క్షయను సంపూర్ణంగా నివారించాలి

క్షయపై అవగాహన కల్పించేందుకు ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ : క్షయపై అవగాహన కల్పించి..నివారించేందుకు కృషి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. క్షయ నివారణ దినం సందర్భంగా సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో రాందేవ్‌రావు వైద్యశాలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ పగడాల శిరీష, మాజీ కార్పొరేటర్ బాబురావు, డీఎంహెచ్ఓ ఉమాగౌరి, జిల్లా క్షయ నివారణ అధికారి శ్రీదేవి, ఉపవైద్యాధికారి శోభరాజ్ హాజరయ్యారు. కుమిదిని దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ హోం స్టూడెంట్స్ తో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు. క్షయను ప్రాథమిక దశలో గుర్తించి చికిత్సను ప్రారంభించాలన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో సేవలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే సూచించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ.. జిల్లాలో ఆరు టీబీ యూనిట్ సెంటర్లు, 26 డిసిగ్నేటెడ్ మైక్రోస్కోపీ సెంటర్లు, 6 ట్రూ నాట్ సెంటర్లు, 1 సీబీ నాట్స్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. ఉచితంగా తెముడా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ తర్వాత ఉచిత మందులు, పోషకాహారం కోసం వేయి రూపాయలు ఇస్తారన్నారు. కార్యక్రమంలో డీఐఓ కౌశిక్, రాందేవ్‌రావు వైద్యశాల మెడికల్ డైరెక్టర్ కమలాకర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అర్చన, మండల వైద్యాధికారులు పద్మావతి, మమత, మౌనిక, శ్రవణ్, మధురవాణి, డీపీసీ సూపర్‌వైజర్ మోహన్, ఏజే కిశోర్, శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

మెడికల్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ శిరీష , మాజీ కార్పొరేటర్ బాబురావు, జిల్లా వైద్యాధికారి ఉమాగౌరి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 24: జేఎన్టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభాగంలో 8 మంది విద్యార్థులు వేదాంత లిమిటెడ్ సంస్థలో ఉద్యోగ అవకాశాలు పొందారు. ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి వార్షిక వేతనం రూ. 11.45 లక్షలు చెల్లించనున్నారు. కాగా సోమవారం ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ జీవీ.నరసింహారెడ్డి మెటలర్జీ విభాగాధిపతి సురేశ్ బాబు అభినందించారు. కళాశాల ప్లేస్మెంట్ లో విద్యార్థులను ఎంపిక చేసుకొని ఉద్యోగాలు ఇచ్చినందుకు వేదాంత లిమిటెడ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

కళాశాల 30వ వార్షికోత్సవం

వేడుకల్లో పాల్గొన్న కళాశాల ప్రధాన అధ్యాపకులు డా. నీడీ నాయుడు

దుండిగల్, మార్చి 24 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతి నగర్ పరిధిలోని వీఎన్ఆర్ వీజేఐఈటీ కళాశాల 30 వ వార్షికోత్సవం సోమవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఆర్డీవో స్పెషల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ డా.అనుపమ్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్య, అభ్యాసనం రెండు విద్యార్థుల జీవితంలో కీలక అంశాలని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అభిలాషించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న బాలానగర్ జోన్ డీసీపీ కే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. మంచి అలవాట్లు, ఆలోచనలు, విషయ పరిజ్ఞానం ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, ప్రిన్సిపాల్ డా.నీడీ నాయుడు, డైరెక్టర్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ డా.బి. చెన్నకేశవ రావు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

గ్రాడ్యుయేషన్ డే..

దుండిగల్ : జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తయారు చేయాలని ముఖ్యఅతిథి డా.పూర్ణిమ అన్నారు. సూరారంలోని బచ్ పన్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే సోమవారం జరిగింది. చిన్నారులను పాజిటివ్ దృక్పథంతో సవాళ్లను ఎదుర్కొనే విధంగా తయారు చేయాలని కోరారు. వారికి పట్టాలను బహుకరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో టి.వి.ఆర్. విద్యా సంస్థల చైర్మన్ టీ కోటిరెడ్డి, బచ్‌పన్ స్కూల్ డైరెక్టర్ పైనం వేణుమాధవ్, ప్రిన్సిపాల్ సరితారెడ్డి పాల్గొన్నారు

దుండిగల్ : సీఎం సహాయనిధి పేదల ఆరోగ్య భద్రతకు వరంగా మారిందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో ఒరిగంటి వెంకటరమరాజుకు రూ.60 వేలు జి. లక్ష్మమ్మకు రూ.35 వేలు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజ లు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో సెంట్రింగ్ కార్మికుడు మృతి

శేరిలింగంపల్లి, మార్చి 24 : విద్యుదాఘాతంతో సెంట్రింగ్ కార్మికుడు మృతి చెందిన ఘటన రాయదుర్గం పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై రాములు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర ఔరత్‌కు చెందిన సతీశ్ లక్ష్మణ్ తేలంగ్ (36) నగరానికి వలస వచ్చి హాఫీజ్‌పేట్‌లో ఉంటున్నాడు. సోదరుడు సోమనాథ్‌తో కలిసి సెంట్రింగ్ పనిచేస్తున్నాడు. గచ్చిబౌలిలోని కాంట్రాక్టర్ ఇర్ఫాన్ వద్ద సెంట్రింగ్ పనులు చేస్తున్న సతీశ్ ఆదివారం ఐదో అంతస్తులో రాడ్ కటింగ్ మిషన్ పట్టుకోగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే పడిపోయారు. అతడిని చికిత్స నిమిత్తం కొండాపూర్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గృహిణి ఆత్మహత్య

మాదాపూర్, మార్చి 24: గృహిణి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన సోమవారం మియాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. మియాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్టాలిన్‌నగర్‌లో నివాసం ఉంటున్న అశోక్, భార్య భవాని (20) 8 నెలల పసిపాపతో కలిసి జీవనం సాగిస్తున్నారు. 23 న వారి మధ్య గొడవ జరగడంతో మనస్థాపానికి గురైన భవాని ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లోని కిటికీకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. పలు అనుమానాలు వ్యక్తం కావడంతో భర్త అశోక్‌ను మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకువెళ్లి విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

దవాఖానపై కేసు నమోదు

కొండాపూర్, మార్చి 24 : వైద్యం వికటించి బాలుడి మృతికి కారణమైన డాక్టర్ అన్వర్, విష్ణుపారమిత హాస్పిటల్‌పై చందానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్స్పెక్టర్ పాలవెల్లి తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్‌లోని విష్ణుపారమిత హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేరిన జాన్సన్ (4)కు వైద్యుడు డాక్టర్ అన్వర్ చికిత్స చేశాడు. డాక్టర్ చేసిన ఇంజక్షన్ వికటించి బాలుడు మృతి చెందిన విషయం తెలిసిందే.బాలుడి తండ్రి రాజు ఫిర్యాదు ఆధారంగా డాక్టర్ తో పాటు హాస్పిటల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజావాణిలో.. సమస్యలపై ఫిర్యాదులు

గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీసీ మల్లారెడ్డి

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

కుత్బుల్లాపూర్, మార్చి 24 : కుత్బుల్లాపూర్ గాజులరామారం జంట సర్కిల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ప్రజలు పలు సమస్యలను ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. 22 సమస్యలపై ఫిర్యాదులు రావడంతో ఆయా విభాగాల అధికారులతో వెంటనే చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డీసీలు సూచించారు.

కూకట్‌పల్లి జోన్‌లో 22 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 22 ఫిర్యాదులు వచ్చినట్లు జడ్సీ అపూర్వ చౌహాన్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 13 , ఇంజినీరింగ్ విభాగానికి 6, ఉద్యానవనం విభాగానికి 1, పారిశుధ్య విభాగానికి 2 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని డీసీ వంశీకృష్ణ తెలిపారు. కూకట్‌పల్లి సర్కిల్‌లో 7 ఫిర్యాదులు రాగా.. వచ్చిన ఫిర్యాదులన్నీ టౌన్ ప్లానింగ్ విభాగానివేనని డీసీ గంగాధర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాలానగర్, మార్చి 24 : దిల్ కుష్ నగర్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి దిల్‌కుష్ నగర్‌లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. దిల్‌కుష్ నగర్ లో జరుగుతున్న డీ సేల్టింగ్ పనులను వారు పరిశీలించారు. ఆయా పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో, సహాయ డోరా కవిత టిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ ఖాజా, అబ్దుల్ ఖాదర్ హుస్సేన్, షేక్ కరీముల్లా, సలీం పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్

ఖర్జూర తినిపిస్తున్న కార్పొరేటర్ నరసింహయాదవ్

రంజాన్ వెలుగులు నింపాలి

మాదాపూర్, మార్చి 24 :రంజాన్ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని ముజాఫర్ హైమద్ నగర్ కాలనీ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం దవాత్ – ఏ – ఇఫ్తార్ కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్, స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జాంగీర్, ఇబ్రహీం, యధూళ్ల, రహిమత్, అల్లావుద్దీన్, మహబూబ్, ఖాజా, మినాజ్, గౌస్, సర్దార్, ముఖిం,అబ్దుల్లా, స్థానిక నాయలు విజయ్, సంతోష్, శివ, అవినాశ్, భాస్కర్, పాండు, వంశీ పాల్గొన్నారు.

బాలానగర్ : ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని గౌరీ నగర్ మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు. ముస్లింలకు ఖర్జూర పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింప చేశారు. కార్యక్రమంలో బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, సయ్య ఎజాజ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, నవాజ్ గౌరీ, ఇలియాస్ బేగ్, నడెం పటేల్, సదన్ గౌరీ, షేక్ షకీల్ షానవాస్ పాల్గొన్నారు.

రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మాని యా యూనివర్సిటీ పరిధిలోని హోటల్ మేనేజ్మెంట్ కోర్సుల (బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 29లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో వచ్చే నెల రెండవ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 29 వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

అచ్చు పరిశ్రమలో స్వల్ప అగ్ని ప్రమాదం

దుండిగల్, మార్చి 24 : పాలిథిన్ సంచులపై అచ్చు వేసే యంత్రంలో షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో మంటలు చెలరేగిన ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని జ్యోతి మిల్క్ కంపెనీ వెనుక ఉన్న శ్రీ శాంత ఇండస్ట్రీస్‌లో కొంతకాలంగా పాలిథిన్ సంచులకు అచ్చువేసే కంపెనీ నడుస్తోంది. ఈ క్రమంలో సోమవారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన కార్మికులు బయటకు పరుగులు తీసి పోలీసులకు సమాచారమిచారు. అదే సమయంలో సమాచారం అందుకున్న జీడిమెట్ల ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో కొద్దిగా మిషనరీ కాలిపోయినట్లు తెలుస్తుంది. ఇప్పటివరకు పరిశ్రమ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు అందలేదని సూరారం సీఐ భరత్ పేర్కొన్నారు.

అరుణోదయ కాలనీలో కార్యవర్గం ఎన్నిక

మాదాపూర్, మార్చి 24: మాదాపూర్ లోని అరుణోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నూతన కార్యవర్గ ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడిగా కె. కోటేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీహరి, ఉపాధ్యక్షుడిగా వసంత కుమార్, జాయింట్ సెక్రటరీగా నంది, కోశాధికారిగా సుబుద్ధిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్.ప్రసాద్ తెలిపారు. కార్పొరేటర్, శాసనసభ్యుల సమన్వయంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని వారు అన్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు జి.ఎస్.రెడ్డి, సుబ్బరాజు, ప్రభు, కృష్ణ ప్రశాంతి పాల్గొన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను